REGD. NO. A. 40 | విడి ప్రతి 0-3-0 | శుక్రవారం 19-2-60

# జమీన్ రైతు

సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామా నాయుడు

సంపుటి 32 * సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి * సంచిక 8



9 తేది వాకాడు (నెల్లూరుజిల్లా) హైస్కూలులో నిర్మాణమైన ఓపెన్ ఎర్ థియేటరుకు ప్రవేశోత్సవం జరుపుతున్న పార్లమెంటు సభ్యులు శ్రీ రేబాల లక్ష్మినరసారెడ్డి. ప్రక్కనున్నవారు డాక్టరు సి. డబ్ల్యు. ఓబర్‌డార్ఫరు.

## హైదరాబాదు లేఖ

### ● క్రొత్తరూపం పొందుతున్న మంత్రుల గదులు
### ● తమకు సంబంధించనివిషయాలపై ప్రకటనలు
### ● సక్రమము, హేతుబద్ధంగాని శాఖల విభజన

పద్నాలుగుమంది మంత్రులు ఉన్నారు. కొందరో మంత్రి అయినా వార్తలు ఇవ్వక పోతారా, వార్తలకోసం అతిగా ఇక బాధ పడనక్కరలేదనుకున్న రాజధాని విలేఖరుల ఆశ ఇంక అడియాసగానే వుంది.

చాలామంది మంత్రులు ఇంకా స్వీయ నియోజక వర్గాలకు, జిల్లాలకూపోయి సన్మానాలు అందుకుంటూనేవున్నారు. మధ్యమధ్య కొందరు ఢిల్లీకి, "ప్రభుత్వపని" పై వెళ్లి వస్తున్నారు. ఇందువల్ల నగరంలో మంత్రులను విలేఖర్లు కలుసుకో గలగడమే గగనమవుతున్నది. సెక్రటేరియేటులో మంత్రుల గదులకు సున్నాలు, రంగులు వేస్తున్నారు. కొందరు మంత్రులు తమ గదులలో కొత్త ఫర్నీచరు ఉండాలని కోరారట. ఇందువల్లకూడా మంత్రులు కొందరు తమ కార్యాలయాల్లో కూర్చొని పనిచేయడంలేదు. పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు గారు మాజీమంత్రి శ్రీ కె. వి. నర్సింగరావు గారి ఇంటిలోనే (బేగంపేట) ప్రవేశించారు. సెక్రటేరియేటులో వారిగదికి తీసుకొన సమ్మతించారు. కాని అందులో మార్పులు చాలా సూచించారట. ఈ మరమ్మతులు ఇంకా జరుగుతున్నాయి. అందుకని ఆయననగరంలో ఉన్నా ఆఫీసుకు రావడంలేదు. నిజానికి పబ్లిక్ వర్క్సు మంత్రిగదిలో మార్పు చాలా అవసరం. ఆగదిలో లైట్లు వెలుగుతున్నా, పంఖాలు ఆడుతున్నా, ఎందుకో మసక చీకటి వున్నట్లు, ఉబ్బరంగా వున్నట్లు నాకు తోస్తూవుండేది. దీన్ని ప్రకాశవంతంచేయడం అవసరం.

మంత్రులు పిడతల రంగారెడ్డి, కొండా లక్ష్మణ్ గారి గదులనుకూడా "రీఫర్నిష్" చేస్తున్నారు. రంగారెడ్డి గారు "టిప్-టాప్" గా వుంటారు. గాంధీభవన్‌లో వారి కార్యాలయంకూడా అలాగే వుంటుంది. వారి ఆఫీసు గది సెక్రటేరియేటులోకూడా వారి ఖ్యాతి ననుసరించే వుండాలికదా. చిన్న పరిశ్రమల మంత్రి కొండా లక్ష్మణ్ గారు తమ గదిని రాష్ట్ర చేతిపరిశ్రమలకు చిన్నపాటి వస్తుప్రదర్శనశాలగా తయారు చేయించారు. వారుపయోగించే పేపర్‌హోల్డర్లు, సిగార్‌బుడ్డులు, ట్రేలు, ఏష్‌ట్రేలు, పేపర్ వెయిట్‌లు వగైరాకూడా ఆంధ్రప్రదేశ చేతిపనివాళ్లు తయారుచేసినవే. కొత్తమంత్రులలో ఈ ఉత్సాహులూ కా

పెద్ద పరిశ్రమల మంత్రి ఏ. సి. సుబ్బారెడ్డి గారు తమ శాఖలపట్ల ప్రదర్శిస్తున్న శ్రద్ధాసక్తులనుచూస్తే ఈ అవకాశంకోసం వారెంత కాలంగా ఎంత ఆతురతతో నిరీక్షిస్తూ వున్నారో ద్యోతకమవుతుంది. వీరుచేస్తున్న ప్రకటనలు, విలేఖరుల గోష్ఠులలో వ్యక్తం చేస్తున్న అభిప్రాయాలు వీరి వుత్సాహానికి తార్కాణాలు. కాని ఇందువల్ల కొన్ని పేచీలు ఏర్పడే అవకాశం వుంది. వీరు ప్రభుత్వానికి సంబంధించిన ప్రతిసమస్యగురించీ మాట్లాడుతున్నారు. ఉదాహరణకు ప్రణాళికామంత్రి ప్రభుత్వ ఆయవ్యయాలగురించీ, ప్రణాళికా కార్యక్రమానికై ఉన్న నిధులలో లోటుగురించి రోడ్డు రవాణా సంస్థగురించి, సమాచారాలను విడుదల చేస్తున్నారు. చిన్న పరిశ్రమలమంత్రి నిరుద్యోగ సమస్యగురించి పారిశ్రామిక సహకార సంస్థలగురించి తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. సహకార సంస్థల వ్యవస్థలోను చట్టంలోను రావలసిన మార్పులను గురించి కూడా సూచనలు చేశారు. పెద్ద పరిశ్రమల మంత్రి సుబ్బారెడ్డిగారు పోచంపాడు, శ్రీశైలం ప్రాజెక్టులగురించీ, సహకార వ్యవసాయ క్షేత్రాలగూర్చి ఖచ్చితమైన తమఅభిప్రాయాలను, తమ సహజమైన ధోరణిలో వెలిబుచ్చారు. సహకారమంత్రి కల్లూరి చంద్రమౌళి గారు సహకారోద్యమంలో తామ ప్రోత్సాహంగల సూత్రాలను గురించి చెప్పారు.

ఇలా స్వేచ్ఛగా అభిప్రాయ ప్రకటనను అధికారంలో వున్నవారుచేస్తే ఒకరకంగా అది మంచిదే అయినా తోటి మంత్రులకు అది ఇబ్బందిగావుండవచ్చును. పైగా ఆయా సమస్యలతో ప్రత్యక్షంగా సంబంధం వున్నవారు తమ అభిప్రాయాలనుకూడా భిన్నంగా ప్రకటిస్తే ప్రజలు అయోమయం కావలసివుంటుంది. ఏ. సి. సుబ్బారెడ్డి గారు రాబోయే మంత్రివర్గ సమావేశంలో తాము ప్రతిపాదించనున్న విషయాలగూర్చికూడా, అదేదో మునిసిపాలిటీయో, కాంగ్రెసు కార్యవర్గమో అయినట్లు, ప్రస్తావించారు. ముఖ్యమంత్రి సంజీవయ్యగారి వైఖరి ఇందుకు పూర్తిగా విరుద్ధమైనది. వారసలు అభిప్రాయాలంటూ ప్రకటించడమే అరుదు. మంత్రిగా వున్నప్పుడు వారు విలేఖరులకు చాలా ఉదారంగా టీ, కాఫీ, గోల్డ్‌ఫ్లేక్ సిగరెట్లు తరచు ఇచ్చేవారుకాని వార్తలు, సమాచారంమాత్రం అరుదుగా ఇచ్చేవారు. ముఖ్యమంత్రి అయిన తరువాతకూడా వీరీ సంప్రదాయాన్ని కొనసాగిస్తున్నారనే చెప్పాలి. వీరి ప్రప్రథమ పత్రికాగోష్ఠిలో విలేఖరులు వేసిన ప్రశ్నలకు వీరిచ్చిన సమాధానాలు బహుస్వల్పం.

నీలం సంజీవరెడ్డి గారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు ఎన్నో ముఖ్యమైన నిర్ణయాలను ప్రభుత్వం తీసుకున్నప్పటికీ ఎంతో కాలానికిగాని బయటపడేవికావు. పత్రికలు, ప్రజలదృష్టితో ఇది ఏమంత వాంఛనీయం కాదు. కాని ప్రభుత్వ నిర్ణయాలు, ఆయా సమస్యలపై ప్రభుత్వవైఖరి, మంత్రుల అభిప్రాయాలు ఒక పద్ధతి ప్రకారం ప్రజలానికి తెలియజేసేమార్గం వుండాలి. ప్రభుత్వ నిశ్చయాలు, వైఖరులగూర్చి ప్రభుత్వ కార్యదర్శి అప్పుడప్పుడు విలేఖరులను "బ్రీఫ్" చేస్తూవుంటారు. మంత్రులు ప్రభుత్వ విధానాలగూర్చి మాట్లాడవచ్చును. ఇందుకోసం సమాచారశాఖపై ఆధారపడవలసిన అవసరంలేదు. అయితే వీరు తమకు సంబంధించిన విషయాలగురించే మాట్లాడడమే వాంఛనీయం.

నిజానికి పద్నాలుగుమంది మంత్రుల మధ్య జరిగిన ప్రభుత్వశాఖల విభజన సక్రమంగా కాని హేతుబద్ధంగా కాని లేదనిపిస్తున్నది. ఆహార, వ్యవసాయశాఖకు కార్మికశాఖకు సంబంధం ఏమిటో తెలియదు. నిజానికి రామచంద్రారెడ్డి గారికి కార్మిక సమస్యలతోగల పరిచయం అత్యల్పం. సహకార సంస్థలను సుబ్బారెడ్డి కొండా లక్ష్మణ్ గార్లమధ్య పంచారు. వీరుభీరుచులా కా

—కొనవ 7 వ పేజీలో

## రాజ్యసభ కాంగ్రెస్ అభ్యర్థులు

ఆంధ్రనుండి ఖాళీ అవుతున్న ఆరు రాజ్యసభసభ్యత్వ స్థానాలలో, అయిదింటికి కాంగ్రెస్ అభ్యర్థుల నియామకం జరిగినట్లు తెలుస్తున్నది. ప్రస్తుతం ఖాళీఅవుతున్న ఆరిలో మూడు స్థానాలుమాత్రం కాంగ్రెసువి. క్రొత్తగా రాష్ట్రకాంగ్రెసుచే సెలక్టు కాబడి కేంద్రపార్లమెంటరీబోర్డు ఆమోదానికి పంపబడిన ఏగురు అభ్యర్థులు:

డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి
అక్బర్ అలీఖాన్ (తెలంగాణా)
డాక్టరు ప్రసాదరావు (రాజమండ్రి)
కె. సి. నాగిరెడ్డి (అనంతపురం)
పున్నయ్య (తెలంగాణ హరిజన)

వీరిలో శ్రీ అక్బర్ అలీఖాన్, శ్రీ గోపాలరెడ్డిగార్లు ప్రస్తుతం సభ్యులుగా వున్నవారు.

ఫోన్ : 280. | గ్రామ్స్ : నిర్మల.

నిర్మల

| | | |
|---|---|---|
| స్పెషల్ పక్కాపొడి | 1 వీశ | రూ. 12—00 |
| ప్లాంటేషన్ కాఫీపొడి | 1 పౌ. | 3—25 |
| స్పెషల్ కాఫీపొడి | 1 పౌ. | 3—50 |
| హోటల్ స్పెషల్ | 1 పౌ. | 3—25 |

అన్నిరకముల కాఫీగింజలు - అధునాతనమైన ఫాన్సీసామానులు సరసమైన ధరలకు దొరకును.

నిర్మలా కాఫీ వర్క్సు
ట్రంకురోడ్డు—నెల్లూరు




## ● లోక కల్యాణార్థం శాంతి - స్పర్థ రెండూ సహజీవనం చేస్తూ వుండవలసిందే!

## ● మనతో ఇంత సఖ్యంగా వుండవలెననే సత్బుద్ధి కల్పం పాకిస్తాన్ పాలకుల కెందుకు కల్గింది?

యుద్ధం ఇక రాదు గాని శాంతిపర్వం మాత్రం వికటిగమైన అశాంతితో, స్పర్థతో కూడివుంటుంది. బహుళక్లిష్టమైన సమస్యలు రాజ్యాలను బాధిస్తున్నవి.

ప్రథమ సమస్య: రష్యా ఎగరవేస్తుండే రాకెట్లు, స్పుత్నిక్కులు, బాలచంద్ర ప్రభలు వగైరా సాధనాలలో అమెరికా వెనకబడిందనే భావం గట్టిగా ప్రబలింది. 'వెనకబడితే వెనకబడినోయ్' అనిపిస్తున్నది. ఈ కలవరం ఎక్కువైనది. అందుచేత, ఎదటివారిని అందుకోడానికి అమెరికన్లు గొప్ప ప్రయత్నం చేస్తున్నారు. 1965 లో గాని అందుకోడం అసాధ్యం. అదైనా సరియైన పద్ధతిలో కథంతా నడిస్తే.

దీని పర్యవసానం: 1965–70 వరకు రష్యేతర ప్రపంచంలో అమెరికా శ్రద్ధ చూపక మానదు. మన తృతీయ–చతుర్థ పంచవర్ష ప్రణాళికలకు అక్కడనుంచి సాయం రాగలదని అందువల్ల ఆశించవచ్చును–రష్యా కడుపు చల్లంగా వుండా!

ద్వితీయ సమస్య: అరేబియా – ఆఫ్రికాలలో రష్యా నిరాటంకంగా ప్రవేశించింది. నాసిం – నజర్ కోట్లాటను మాయం చేసి ఆ ప్రాంతాలలో అభివృద్ధి కార్యక్రమాలకు నూతనమైన నమూనాలో సాయం చేయడానికి పూనుకున్నది. మధ్యప్రాచ్యంలో ఈవిధంగా భద్రమైన స్థావరం రష్యాకు దొరికింది.

ఆఫ్రికాలో రష్యా 'పురోగమనం' అతి జాగ్రత్తగా గమనింపదగివున్నది: మన దేశానికి నిన్న మొన్ననే వచ్చి వెళ్ళిన మదాం ఫుర్ట్వా థర్ట్, ఫియ్యాబిక్ కామరూన్స్ ప్రాంత స్వాతంత్ర్యప్రాప్తి సంరంభంలో పాల్గొనడానికి వెళ్ళివుండెను. ఆయన రష్యా విదేశాంగ వ్యవహారాల ఉపమంత్రి. ఆయనవెంట బైలోరష్యా, యూక్రేన్ (రష్యాలోని రాష్ట్రాలు) ప్రతినిధులు వెళ్లిరి బహుశా, ఈ రాష్ట్రాల ప్రతినిధులు నేరుగా స్వతంత్ర కామరూన్స్ ప్రాంతంతో వ్యవహరించగలరేమో ఇకమీదట! రష్యేతర ప్రపంచంలో ఏ ప్రాంతాలకు సన్నిహితంగావుండే రష్యా రాష్ట్రాలతో ఆ ప్రాంతాలు నేరుగా వ్యవహరించడానికి కొన్ని ఏర్పాట్లను రష్యా కేంద్రం చేస్తున్నట్లు వినికిడి. సన్నిహితత్వమంటే ప్రజల ఆచారవ్యవహారాలు, భాష, వేషం వగైరాలలో సామీప్యం.

లైబీరియా ప్రాంతానికి అధ్యక్షుడు నాల్గవసారి అధిపతిని స్వీకరించిన సందర్భములో జరిగిన సంరంభాన్ని పురస్కరించుకొని ఉక్రేన్ (రష్యా) కమ్యూనిస్టుపార్టీ నాయకుడు అక్కడ హాజరైనాడు. అంతట గినీ అధ్యక్షునితో కలిసి సంప్రదించాడు. గినీ అధ్యక్షుడదివరకే రష్యాయాత్ర ముగించుకొని స్వదేశం చేరినాడు. అటుపిమ్మట ఘన ఉపప్రధానిని కలిసినాడు; టోగోలాండ్ ప్రధానితో కలిసి, ఆదేశ స్వాతంత్ర్యప్రాప్తిని సంరంభించే ఉత్సవాలలో పాల్గొనడానికి రష్యా ప్రతినిధివర్గం తప్పక రావలెనని ఆహ్వానం అందుకొని వెళ్లినాడు. గినీకి రాయబారిగా మధ్యప్రాచ్యంలో ఆరితేరిన డేనియల్ సోలోద్ రష్యా రాయబారిగా పోతున్నాడు.

ఆఫ్రికా ప్రాంతాలలో కమ్యూనిజం ప్రచారాన్ని యిప్పుడు ఎవ్వరూ సాగించడం లేదు. ఆర్థికసాయం, సద్భావం, సఖ్యం మాత్రమే ప్రస్తుతం కార్యసాధక విధానాలు.

మాస్కోలో ఆఫ్రికా పౌరులను శిక్షితులనుచేసే విద్యాలయం నెలకొల్పగలరు. కాని కేవలం కార్మికరంగంలో పనిచేసే వారినీ, సామ్రాజ్య విరోధ కార్యక్రమాన్ని కొనసాగించగల మరికొంతమందినీ అందులో శిక్షణ చేస్తున్నారు.

ఇదిగాక ప్రొఫెసర్ పొటెఖిన్ ఆధ్వర్యాన రష్యా–ఆఫ్రికా బాంధవ్యసంఘం ఒకటి పనిచేస్తున్నది. రాజీ బేరాలాడి స్వరాజ్యం సంపాదింతామనే మితవాద ఆఫ్రికా ప్రజానాయకుల ధోరణిని ఖండిస్తూ, కేవలం శాంతియుతంగా ఉద్యమాలు నడిపి విజయం సాధిస్తామనే ప్రజానాయకుల ధోరణిని విమర్శిస్తూ, అవసరమైనపుడు అన్ని పద్ధతులను వినియోగించుకోడానికి సిద్ధమైనవారే చిత్తశుద్ధిగల సామ్రాజ్య విరోధులనే పంథాలో ఆ ప్రొఫెసరు ప్రచారం సాగిస్తున్నాడు.

మధ్యప్రాచ్యంలో తిన్న దెబ్బల వలన జాగ్రత్తపడి, రష్యన్లు ఆఫ్రికాలో నెమ్మదిగా, అనుకూల వాతావరణాన్ని అనుసరించి తమ పశ్చిమవిరోధి బృందపు దేశాల పెత్తనంలో నుంచి ఆ దేశాలను విడిపించే ప్రయత్నం చేస్తూ, లోగా విముక్తి పొందిన దేశాలకు వ్యాపారసౌలభ్యం, ఆర్థిక సాయం చేస్తూ పోతూవున్నారు.


### జ్యోతిష ప్రభావం

జ్యోతిషశాస్త్ర ప్రభావం, ఒక మద్రాసు మాజీ మంత్రిని, పార్టీని మార్చుకొనేట్టుచేసింది. నాడీజ్యోతిష శాస్త్రాన్ని దక్షిణాదిన చాలమంది విశ్వసిస్తారు. దీనిని మన ఋషిపుంగవులేనాడో వ్రాసిపెట్టారని మనవారి నమ్మకం.

శ్రీ మాన్ రాజగోపాలాచారి, గాంధిమహాత్ముని వాణి అని, మహాత్ముని జీవితాశయం నిర్వర్తించుటకు, రాజాజీ దీర్ఘకాలం జీవిస్తాడని ఒక నాడీజ్యోతిష పండితుడు చెప్పగా మద్రాసు మాజీ కాంగ్రెసు మంత్రి ఒకరు స్వతంత్రపార్టీలో చేరాడట!

తృతీయ సమస్య: జర్మనీ కథ అట్లాగే వున్నది. అగ్రరాజ్య సమావేశాలలో రాజీ కుదరకపోతే, తూర్పు జర్మనీతో రష్యా ప్రపంచపు దేశాల ప్రత్యేక శాంతి సంధి

—కొరవ 9వ పేజీలో

## ఆంధ్రదేశపు అండమాన్ దీవులుగా చెప్పకోదగినది; నాగరికతతో, ప్రగతితో సంబంధంలేనిది; ఇంతవరకు ఏ గవర్నరూ చూడనిది అయిన—

★ ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ భీమసేన్ సచార్, వారి సతీమణి శ్రీమతి లలితా సచార్‌గారలు యీనెల 11 తేది నుండి 15 తేది వరకు అయిదు రోజుల పాటు నెల్లూరు జిల్లాలో అవిరామంగా సంచరించారు. ఏ గవర్నరు అడుగుపెట్టని శ్రీహరికోటలోగూడా యీ కాంగ్రెస్ గవర్నరు సంచరించారు. గవర్నరు దంపతుల పర్యటన విశేషాలను దిగువ యిస్తున్నాము.

# ★ శ్రీహరికోట ద్వీపంలో గవర్నరు శ్రీ సచార్ ★

## ఫారెస్టు రేంజరును ప్రభువుగా భావించే అమాయిక యానాదులు

- కోట పంచాయతీ సన్మానం
- వాకాడు హాస్టలు సందర్శనం
- జిల్లాపరిషత్తుకు సలహాలు
- కప్పరాళ్లతిప్ప, కావలి కార్యక్రమం



విశాలమైన వాకాడు హాస్టలు ప్రాంగణంలో గవర్నరు శ్రీ సచార్‌కు స్వాగతమిస్తున్న శ్రీ యస్. బాలకృష్ణారెడ్డి.

చిత్తూరు జిల్లా పర్యటన ముగించుకొని గవర్నరు దంపతులు 10 తేది సాయంత్రం గూడూరు చేరారు. వారివెంట అంగరక్షకుడు కెప్టెన్ యల్. డి. పెరిస్టిన్, ప్రైవేటు కార్యదర్శి శ్రీ శేలనాయర్ వచ్చారు. గూడూరు బంగళావద్ద జిల్లా కలెక్టరు శ్రీ యం. యం. బేగ్, జిల్లా పోలీసు సూపరింటెండెంటు శ్రీ ఎల్. కె. మునుస్వామిగారలు స్వాగతమిచ్చారు. పిమ్మట గూడూరు మున్సిపల్ ఛెర్మన్ శ్రీ పాన్నలూరు కోటారెడ్డి, గూడూరు పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ బేమారెడ్డి రామచంద్రారెడ్డి, శాసనసభ్యుడు శ్రీ వెల్లటి గోపాలకృష్ణారెడ్డి ప్రభృతులు, సబ్ కలెక్టరు శ్రీ పి. సీతాపతి, డిప్టీ పోలీసు సూపరింటెండెంటు శ్రీ పి. సుందరరామరెడ్డిగారలను గవర్నరుకు కలెక్టరు పరిచయం చేశారు. వందలాది గూడూరు పౌరులు గవర్నర్‌కు స్వాగతమిచ్చారు.

### రక్తదాత పరిచయం

11 తేది ఉదయం కొందరు గూడూరు పురప్రముఖులకు గవర్నర్ ఇంటర్వ్యూ యిచ్చారు. రక్తదాత శ్రీ యస్. వి. నరసింహారావు గవర్నరును కలసికొన్నారు. రక్తదానం విషయమై శ్రీ నరసింహారావును గవర్నర్ శ్రీ సచార్ కొన్ని వివరములడిగి తెలుసుకొన్నారు. శ్రీ నరసింహారావుగారి మహోత్కృష్టసేవను ప్రశంసించి, అభినందించారు.

### కోటా, వాకాడు సందర్శనం

తరువాత బయలుదేరి సతీ సమేతంగా గవర్నరు కోట చేరుకొన్నారు. అక్కడ జిల్లా పరిషత్ ఉపాధ్యక్షుడు, కోట పంచాయతీ అధ్యక్షుడు శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి గవర్నరుకు స్వాగత పత్రిం సమర్పిస్తూ గూడూరు, రాపూరు, సూళూరుపేట, వెంకటగిరి, నెల్లూరు తాలూకాల రైతులకు ప్రాణప్రదమైన సోమశిల ప్రాజెక్టును సత్వరం నిర్మించవలసిందిగా కోరారు. పులికాట్ నుండి సప్లయి ఛానల్ త్రవ్వి తూపిలి చెరువును పునరుద్ధరించవలసిందిగా గూడా విజ్ఞప్తి చేశారు.

శ్రీ భీమ్‌సేన్ సచార్ సమాధానం యిస్తూ సోమశిల ప్రాజెక్టు విషయం ప్రభుత్వం ఆలోచనలో ఉన్నదన్నారు. ఇతర కోరికలను ప్రభుత్వానికి అందచేస్తానన్నారు.



కోట క్లబ్బును దర్శించవస్తున్న గవర్నర్ దంపతులు. గవర్నరుకు కుడివైపున వున్నవారు కోట పంచాయతీ అధ్యక్షుడు శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి

గవర్నరు పర్యటనలో తర్వాతి మజిలీ వాకాడు గ్రామం. అక్కడ శ్రీ బాలకృష్ణారెడ్డిగారి కృషి గవర్నరు దంపతులను ఆనందంలో ముంచివేసింది. అనాధ బాల బాలికల వసతి గృహాన్ని, పాఠశాలను చూశారు. శ్రీ బాలకృష్ణారెడ్డిగారు సాహసంతో ప్రారంభించి నిస్వార్థంతో కొనసాగిస్తున్న కృషిని శ్లాఘించారు. శ్రీ బాలకృష్ణారెడ్డిగారి తల్లి వృద్ధురాలైన తల్లిని సుపుత్రునిగన్న ధన్యజీవి అని అభినందించారు. విద్యార్థుల క్రమశిక్షణ మెచ్చుకొని పెద్దవారైన తర్వాత, ప్రతి ఒక్కరూ ఒక అనాధబిడ్డని చేరదీసి, పైకి తెచ్చి సంస్థ ఋణం తీర్చుకొమ్మని, వారికి హితవు గఱపారు. రెవరెండ్ డాక్టరు పి.బి.ర్ డార్బర్ గారు సంస్థకిచ్చిన సహకారాన్ని ప్రశంసించారు. రెండువందల రూపాయల విరాళాన్ని ఇచ్చారు.

గవర్నరు దంపతుల రాక సందర్భంలో విద్యార్థి విద్యార్థినులు కవాతు, నృత్యప్రదర్శనలు యిచ్చారు.

### శ్రీహరికోట పర్యటన

ఆంధ్రప్రదేశ్‌కు అండమాన్‌వంటి శ్రీహరికోట ద్వీపంలో ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ భీమ్‌సేన్ సచార్ 12 తేది నుంచి రెండు రోజులు పర్యటించారు.

50 చ. మైళ్ల విస్తీర్ణంగల ఈ ద్వీపంలో చౌకకట్టె సమృద్ధిగా దొరుకుతుంది. ఇదిగాక పేముకూడా వున్నది. చిప్పలు, జిప్సమ్ ఈ ద్వీపంనుంచి ప్రభుత్వానికి 6 లక్షల వార్షిక ఆదాయం తెచ్చిపెట్టే ఇతర అంశాలు.


విస్మయానికి ఒకనాడు సుప్రసిద్ధమైన ఈ ప్రాంతాన్ని ఇంతవరకు ఏ గవర్నరూ చూడలేదు. రోడ్డులేని కారణాన నాగరికతతో ప్రగతితో ఏ సంబంధం సృష్టించుకోలేక, వెనకబడిన పదివేలమంది యానాదులకు నిలయమైన ఈ ద్వీపం, గవర్నరు వస్తున్నారనగానే మద్రాసు నుంచి, నెల్లూరు నుంచి అలంకారాలు ఆభరణాలు తెప్పించుకొని ముచ్చటగా తయారయింది. వెళ్లినవారందరూ అప్పుడు చూసినదానిని అంతకుముందు విన్నదానిని ఎలా సమన్వయించుకోవాలో తెలియక తికమకపడ్డారు.

కొత్తదేశంలో 12 తేది పుదయం పడవ దిగింది మొదలుకొని, గవర్నరుగారు మర్నాడు మధ్యాహ్నం పడవ ఎక్కేవరకు యానాదుల స్థితిగతులను ఆలోచించడం, కనుక్కోవడంలో నిమగ్నులయ్యారు. ఒక యానాదినిపిల్చి ప్రభుత్వం ఎవరిదని అడిగారు, మనదని సమాధానం చెప్పాడతడు. అయితే ప్రభువెవ్వరని మళ్లీ అడిగారు. తర్జుమాచేస్తున్న ఫారెస్టు రేంజి ఆఫీసర్ను చూపించి "మీరేబాబూ" అంటూ దణ్ణం పెట్టాడా యానాది.

మరో యానాది, దేవుడు రెండు వరాలిస్తే, రోడ్డు, కూడుగుడ్డా కోరుకుంటాననీ; ఒక్కటేవరం యిస్తే గార్డుప్రమోషన్ కోరుకుంటానని అన్నాడు.

మెుదటిసారిగా యానాదులను ఉద్దేశించి మాట్లాడుతూ శ్రీ సచార్ ఈ ద్వీపవాసుల స్థితిగతులు ప్రభుత్వానికి తెలియజేయాలని, వారి అభివృద్ధికి తన ప్రయత్నాలను ప్రభు

—రెండవ 8 వ పేజీలో

దీర్ఘకాలమన్నికకు
మృదువైనవ్రాతకు
పూర్ణా పెన
పూర్ణా ఇండస్ట్రీస్
గాంధీనగరం. విజయవాడ.2.

# ★ వార్తలు - వ్యాఖ్యలు ★

(2వ పేజీ తరువాయి)

మానవు నచ్చచెప్ప ప్రయత్నించాడు కాని, చైనా – ఇండియా సరిహద్దుతగాదా పరిష్కారానికి ఏ ప్రతిపాదన తీసుకురాలేదు. మధ్యస్థుడుగాకూడ కృశ్చేవ్ రాలేదు. కృశ్చేవ్ తో 100 నిముషాలు మాట్లాడిన తర్వాత రాజ్యసభలో ప్రసంగిస్తూ, చైనాతో సంప్రదింపుల కేమాత్రం అవకాశం లేదని శ్రీ నెహ్రూ చెప్పిన దానినిబట్టి, యీ విషయంలో కృశ్చేవ్ జయప్రదం కాలేదనే భావించవలసివస్తున్నది. కాని వివాదం తప్పక పరిష్కారం కాగలదనే కృశ్చేవ్ దృఢవిశ్వాసం. దీనిని ఆయన సాధించగలిగితే, రష్యాకేకాదు, కమ్యూనిస్టు కూటమికే ఘన విజయంగా చెప్పుకోవలసివుంటుంది.

## అవినీతి విచారణ

ఈసారికూడ పార్లమెంటు చర్చలు జోరుగానే జరుగుతున్నాయి. రాష్ట్రపతి ప్రసంగంపై జరిగిన చర్చలలో, ఇండియా–చైనా సంబంధాలు, కేరళ ఎన్నికలు, విద్యార్థుల సమ్మెలు, ప్రభుత్వోద్యోగుల జీతాల స్కేళ్ల విషయం గురించి పలువురు సభ్యులు ప్రస్తావించినప్పటికీ, ఉన్నతాధికారుల అవినీతిని విచారింపచేయుటకు, ఒక వున్నతాధికార సంఘాన్ని నియమించాలని శ్రీ చింతామణిదేశ్ ముఖ్ చేసిన ప్రతిపాదనమీద తీవ్రమైన చర్చ జరిగింది. రాజ్యసభలో జరిగిన చర్చల్లో, ఉన్నతాధికారుల అవినీతిపై బహిరంగవిచారణ జరిపించమని, భూతపూర్వ కాంగ్రెస్ నాయకులకు చేసిన సవాలుకు, మాజీ అలహాబాదు హైకోర్టు న్యాయమూర్తి, రాజ్యసభ సభ్యులు శ్రీ పి. యన్. సప్రూ చక్కని సమాధానాన్నిచ్చారు. ఆరోపణలు బయటపడగానే విచారణసంఘాన్ని నియమించేందుకు మన రాజ్యాంగ చట్టంలో అవకాశంలేదని వివరించారు. దేశ్ ముఖ్ ప్రతిపాదనను శ్రీ నెహ్రూ త్రోసిపుచ్చుతూ, వున్నత స్థానాలలో వుంటున్న వారిమీద అస్పష్టమైన నిందారోపణలు చేయడం విచారకరమన్నారు. రాజ్యసభలో జరిగిన చర్చలవరకు దేశ్ ముఖ్ ప్రతిపాదన విషయంలో కాంగ్రెసు సభ్యులు విజయమొందారు. కాని యీ విషయంలో పాలకవర్గ బలహీనతను మనం విస్మరించరాదు. లోక్ సభలో యీ సమస్యమీద ప్రతిపక్షాల నాయకులు కల్లోలం చేసే అవకాశం లేకపోలేదు. దేశ్ ముఖ్ ఆరోపణలు నిజమైనవో కావో గాని, యీ విషయం దేశంలో నెహ్రూమీద ప్రజాభిప్రాయాన్ని మరలుస్తున్నది. అవినీతిపరులెవ్వరో తేలడం కూడ దేశానికి, ముఖ్యంగా కాంగ్రెసు క్షేమానికి మంచిది. ఏదోవిధంగా దీనిని విచారణ జరిపించి, ప్రజల్లోవున్న దురభిప్రాయాలను పారద్రోలాలి. దేశ్ ముఖ్ తన ఆరోపణలను ప్రధాని ముందువుంచితే, [illegible] దానికి సంబంధించిన ఒక మాజీ న్యాయమూర్తిచేత వాటిని విచారణ చేయించేందుకు ప్రభుత్వంకూడ సంసిద్ధంగానుండడం సంతోషించదగిన విషయం.

## డా. జోసఫ్ ఆత్మహత్య

భారత వ్యవసాయ పరిశోధన కేంద్రంలో పనిచేస్తున్న డాక్టర్ జోసఫ్ ఆత్మహత్య చేసుకున్న విషయం, ప్రభుత్వాన్ని ప్రజలను కలతపెట్టింది. డాక్టర్ జోసఫ్, ప్రతిభావంతుడైన పరిశోధక శాస్త్రజ్ఞుడు. కాని వీరు ప్రమోషన్ కోసం చాలాకాలం నిరీక్షించినా, ఫలితం కనిపించకపోగా, నిరాశ నిస్పృహలతో ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ విషాదకర సంఘటన, భారత రాజధానిలో కలవరం కలిగించింది. పార్లమెంటులో యిది ప్రస్తావనకుకూడ వచ్చింది. ప్రధాని శ్రీ నెహ్రూ యీ అతివిషాదకర సంఘటనకు విచారం ప్రకటించారు. మున్ముందు [illegible] యిలాగు జరగకుండా, అందుకు సంబంధించిన నిబంధనలను మార్చివేస్తామని, అందరికీ న్యాయం సమకూర్చుతామని హామీ యిచ్చారు. ఆహారమంత్రి శ్రీ పాటిల్ రు. 25 వేలు వసూలుచేసి, జోసఫ్ కుటుంబానికిచ్చారు. ఇతర దేశాలలోవలె, మన దేశంలో శాస్త్రజ్ఞులకు, సాంకేతిక నిపుణులకు, వేతనాలుగాని, గౌరవ మర్యాదలు చాల తక్కువ. అందువల్లనే వీరు, మన ప్రభుత్వోద్యోగాలలో చేరడంలేదు. ఎవరో కొందరు చేరినా, తర్వాత వుద్యోగాలను త్యజించివేస్తున్నారు. విదేశాలకు విద్యాభ్యసించడానికి వెళ్లిన మన శాస్త్రజ్ఞులు, సాంకేతికులు మన దేశానికి తిరిగిరావడంలేదు. విదేశాలలో వుండిన 3500 మంది భారతీయ శాస్త్రజ్ఞులలో 1100 మంది మాత్రమే భారతదేశానికి తిరిగివచ్చారంటే, స్వదేశంలో వారికి ప్రోత్సాహకరమైన పరిస్థితులు లేవని స్పష్టమౌతున్నది. శాస్త్రవిజ్ఞానంపట్ల విశేష గౌరవాభిమానాలున్న ప్రధాని శ్రీ నెహ్రూ, మనదేశంలో శాస్త్రజ్ఞులు, సాంకేతిక నిపుణులపట్ల చూపబడుతున్న అనాదరణను సరిదిద్దడం అత్యంత అవసరం. అప్పుడు శాస్త్రజ్ఞులలో నిరాశా నిస్పృహలకు అవకాశం వుండదు.

## కేరళ ప్రభుత్వం

త్వరలో కేరళలో ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడబోతున్నది. కేరళ అసెంబ్లీలో మెజారిటీ పార్టీ అయిన కాంగ్రెసుపార్టీ నాయకుడుగా శ్రీ శంకర్ ఏకగ్రీవంగా ఎన్నిక కావడం సంతోషదాయకమైన విషయం. [illegible] అధ్యక్షాన కేరళలో ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడనుండడం ముదావహం. శ్రీ పట్టం తాణుపిళ్లెను కేరళ ప్రభుత్వ ముఖ్యమంత్రి పదవికి [illegible] సముచితమే. కేరళ ముస్లింలీగు ప్రతినిధికూడ మంత్రివర్గంలో సభ్యత్వం కల్పించడం న్యాయం. దీనివల్ల కాంగ్రెసు ఆశయాలు మంటగలసేదేమీ లేదు. రాజకీయరంగంలో అప్పుడప్పుడూ ఆకస్మికంగా ఏర్పడుతున్న అత్యవసర పరిస్థితులదృష్ట్యా, యిటువంటి కలయికలు, సర్దుబాట్లు తప్పనిసరికాగలవు. ఎంత కృషిచేసి అయినా, ఎంత త్యాగానికైనా సిద్ధపడి అయినా, "విభజించి, విధ్వంసంచేయాలి" అనే కమ్యూనిస్టుల వ్యూహాన్ని దెబ్బతీసేందుకు, కేరళలో ప్రజాస్వామ్య వాదులైన కాంగ్రెసు, ప్ర. సో. పార్టీ, ముస్లింలీగు తదితర పార్టీలు, "ఐక్యంగావుంటూ, వుమ్మడిగా పాలించ" వలసివుంటుంది.

---


నెల్లూరు వినాయకలో చూడండి!




చంద్రికా పిక్చర్సు వారి

శ్రీకృష్ణరాయబారము

(శ్రీ తిరుపతి వేంకటకవుల పద్యరత్నములతో)

డైరెక్షన్.. జగన్నాథ్... నిర్మాత.. వై.వి.రామానుజం

రఘురామయ్య - గుమ్మడి - రాజనాల - కాంతారావు - అద్దంకి - కె. వి. యస్. శర్మ -
ఏ.వి. సుబ్బారావు - మిక్కిలినేని - రామశర్మ - గాదేపల్లి రామయ్య - నెల్లూరు సుబ్బారావు -
సంధ్య - హేమలత - ఋష్యేంద్రమణి — నర్తకి : జెమిని - కె. చంద్ర.


Edited, Printed and Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Press, 170 Thipperajuvari Street, Nellore